తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 06 సెప్టెంబర్ 2026
పేజీలు : 8



## క్యాన్సర్‌తో బాధపడుతున్న

# యువకుడికి కేటీఆర్ భరోసా

### సండ్ర చొరవతో వీడియో కాల్‌లో పరామర్శ..

**"ధైర్యంగా ఉండు తమ్ముడు.. అటు వీరన్న, ఇటు నేనున్నా"**

**త్వరలోనే ఇంటికి వచ్చి నేరుగా కలుస్తానని హామీ..**

**కేటీఆర్ మాటలకు కన్నీటి పర్యంతమైన మణికంఠ**



**పెనుబల్లి సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ఎముక క్యాన్సర్ తో బాధపడుతున్నఓ యువకుడికి కేటీఆర్ వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యాన్ని, ఆనందాన్ని అందించి ఆ సమయాన నేనున్నా అంటూ ఆ యువకుడికి ఓ పెద్దన్నలా మానసిక ధైర్యాన్ని ఇచ్చినసంఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లో చోటుచేసుకుంది . ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర గ్రామానికి చెందిన బన్నే మణికంఠ అనే ఓ యువకుడి దీన గాద. యుక్త వయసులో తోటి మిత్రులతో చదువుతూ ఆనందంగా తిరుగుతూ గడపాల్సిన వయసులో దురదృష్టవశాత్తు ఎముక క్యాన్సర్ అనే భయంకర మహమ్మారి వ్యాధి సోకి ఎటు కదలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుడి పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హుటాహుటిన మణికంఠ ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకొని అధైర్య పడవద్దు జాగ్రత్తగా ఉండు అంటూ ధైర్యంచెప్పారు. బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంటే అమితమైన ప్రేమ ఆయనతో ఎప్పటికైనా మాట్లాడాలి అనె బలమైన కోరిక ఆ యువకుడి మనసులో ఉన్నది తెలుసుకొన్న సండ్ర చెలించిపోయి కేటీఆర్ కు వీడియో కాల్ చేసి మణికంఠతో అప్పటికప్పుడే మాట్లాడించారు.

వార్తా లోపలి పేజీలో

## 1,75,858 మంది ఓటర్లకు అధికారుల ద్వారా నోటీసులు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామాలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.

మిగతా 2లో

## "గణేష్ ఉత్సవాలపై పోలీసుల నిఘా.. రౌడీషీటర్ల కదలికలపై కన్ను"



వార్తా లోపలి పేజీలో

**నేడే పోంచర్ల..**

# పోచమ్మ తల్లి, ముత్యాలమ్మ జాతర

- నాటి పొంచర్ల... నేడు హుజూర్ నగర్
- తెలంగాణలో రెండో అతిపెద్ద బోనాల జాతర
- ప్రతి ఏడాది శ్రావణమాసంలోనే జాతర ఆనవాయితీ
- ప్రతిక్షణం సీసీ కెమెరాల నిఘాలో జాతర
- మూడు రోజులపాటు సాగనున్న జాతర
- నేడు పూజలందుకోనున్న పోచమ్మ, ముత్యాలమ్మ, మద్దిరావమ్మ, అంకమ్మ, మహాలక్ష్మమ్మ , దేవతా మూర్తులు
- హాజరు కానున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
పట్టణంలోని ఊరచెరువు దగ్గర ఎన్నో దశాబ్దాల క్రితం పోచమ్మ తల్లి కొలువుతీరింది. పోచమ్మ తల్లి పేరు మీదనే ఆనాడు పోంచర్ల గ్రామంగా

వార్తా లోపలి పేజీలో



# హక్కుల సాధనకు కదం తొక్కుదాం




**○ఈనెల 10న హైదరాబాద్ సభను విజయవంతం చేయండి ○లక్ష మందితో కదంతొక్కనున్న ఉద్యోగులు ○పీఆర్సీ నివేదిక ఇచ్చి 2 నెలల్లో అమలు చేయాలి ○పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను తక్షణమే విడుదల చేయాలి ○టీజీఈ జేఏసీ రాష్ట్ర నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు పిలుపు ○ఖమ్మంలో భారీగా ఉద్యోగుల సన్నాహక సమావేశం**

**ఖమ్మం, సెప్టెంబరు 5 (జనంసాక్షి):**
రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న హైదరాబాద్‌లో లక్ష మందితో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా టీజీఈ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఉద్యోగులు పోటెత్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

**విమానాన్ని గమ్యం చేర్చే బాధ్యత నాది: మారం జగదీశ్వర్**

జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ముందుంటుందని గుర్తుచేశారు. 206 ఉద్యోగ సంఘాలు సొంత అజెండాలను పక్కనపెట్టి ఉమ్మడి సమస్యలపై ఏకతాటిపైకి వచ్చాయని తెలిపారు. "జేఏసీ సారథిగా నేను ఉద్యోగులనే ప్రయాణికు లతో విమానాన్ని నడుపుతున్నాను.. దాన్ని క్షేమంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యత నాదే" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం ప్రభుత్వం గొప్పగా చెప్పు కోవాల్సిన పని కాదని, అది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల బకాయిలు చెల్లించడం హర్షణీయమని, హెల్త్ కార్డుల ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో

వార్తా లోపలి పేజీలో

# పురిటి నొప్పులకు 'బిల్లు' సెగ తగలకుండా..



- ఖమ్మం కార్పొరేట్ వైద్యంలో సరికొత్త ఊరట
- నార్మల్ అయినా.. కత్తి పడినా పదిహేను వేలకే!
- 'సుగుణ' నిర్ణయంతో పేద, మధ్యతరగతి గర్భిణులకు కొండంత ధైర్యం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
పండంటి బిడ్డ పుట్టబోతోందంటే ఇంట్లో సంబరం అంబరాన్నంటాలి. కానీ, నేటి రోజుల్లో నెలలు నిండుతున్న కొద్దీ సంబరం సంగతేమో గానీ, భార్యాభర్తల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. "డెలివరీ ఎలా అవుతుందో.. ఆసుపత్రి బిల్లు ఎక్కడ తడిసి మోపెడవుతుందో.." అన్న బెంగ మధ్యతరగతిని నిద్రపోనివ్వడం లేదు. కాన్పు కోసం వెళ్లిన కుటుంబాలు బయటకొచ్చేసరికి జేబులు ఖాళీ అయి, చేతికి అప్పుల చిట్టా మిగులుతున్న రోజులివి. ఇలాంటి పరిస్థితుల్లో ఖమ్మం నగరంలోని సుగుణ ఆసుపత్రి సామాన్యుడికి చల్లని కబురు చెప్పింది.

### 'కడుపుకోత'కు అదనపు బాదుడు లేదు

ఈ రోజుల్లో ప్రైవేటు ఆసుపత్రి గడప తొక్కితే.. నార్మల్ డెలివరీ రూ.50 వేలు దాటుతోంది, పొరపాటున సిజేరియన్ చేయాల్సి వస్తే లక్ష రూపాయలు ఇట్టే తేలిపోతున్నాయి. చివరి నిమిషంలో 'పరిస్థితి బాగోలేదు, ఆపరేషన్ తప్పదు' అని డాక్టర్లు చెప్పగానే బిడ్డ క్షేమం కోసం కుటుంబాలు ఎక్కడికక్కడ అప్పులు వెతుక్కోవాల్సి వస్తోంది. అయితే, సుగుణ ఆసుపత్రి ఈ ఆందోళనకు తెరదించుతూ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ప్రసవం సాధారణంగా జరిగినా.. లేదా కత్తి పెట్టి సిజేరియన్ చేయాల్సి వచ్చినా.. ఒకే ఒక్క మాట, కేవలం ?15 వేలకే ప్యాకేజీని ఖరారు చేసింది.



### అన్నింటికీ కలిపి ఒకటే మాట

చాలాచోట్ల ప్యాకేజీ అని చెప్పి లోపలికి వెళ్లాక మత్తు మందు డాక్టరు ఫీజని, రక్త పరీక్షలని, అత్యవసర ఇంజెక్షన్లని విడివిడిగా బిల్లులు బాదుతుంటారు. కానీ, ఇక్కడ డెలివరీ చార్జీలతో పాటు అనస్థీషియా ఫీజు, బేసిక్ రక్త పరీక్షలు, కాన్పు సమయంలో వాడే ప్రాథమిక మందులను కూడా ఈ ?15 వేలలోనే చేర్చడం గమనార్హం. దీనివల్ల ప్రసవానికి వెళ్లే ముందే కుటుంబానికి అయ్యే ఖర్చుపై పక్కా లెక్క ఉంటుంది. చిన్న జీతాలతో నెట్టుకొచ్చే ఉద్యోగులు, రెక్కాడితే గానీ డొక్కాడని రోజువారీ శ్రామికులు ప్రసవ ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా సుగుణ హాస్పిటల్ భరోసా ఇస్తోంది. బిడ్డ లోకంలోకి అడుగుపెట్టే వేళ.. తల్లిదండ్రుల ముఖంలో ఆసుపత్రి బిల్లుల తాలూకు ఆందోళన కాకుండా, స్వచ్ఛమైన చిరునవ్వు కనిపించాలన్న ఉద్దేశంతో తెచ్చిన ఈ సరికొత్త ప్యాకేజీ జిల్లావాసుల దృష్టిని ఆకర్షిస్తోంది.






# 1,75,858 మంది ఓటర్లకు అధికారుల ద్వారా నోటీసులు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసుల ప్రకారం 14,680 మంది ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పేర్ల అసంబద్ధత వున్న వారు ధృవీకరణలు సమర్పించకున్న, సంబంధిత బూత్ లెవల్ అధికారులు పంచనామా చేసి ధృవీకరిస్తారన్నారు.

### అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

### అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తుది జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్త హవా.. గ్రామంలో గందరగోళం!

- పంచాయతీ పదవి భార్యది... పెత్తనం మాత్రం భర్తదా?
- ప్రజలను బెదిరిస్తున్నారంటూ ఎంపీడీఓకు ఫిర్యాదు
- రోడ్డుపైనే పశువులు.. వ్యర్థాల కుప్పలతో స్థానికులకు అవస్థలు
- సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిక

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోనిసోములగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ భర్త వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ సర్పంచ్‌గా భార్య ఉన్నప్పటికీ.. అధికారిక బాధ్యతలు తనవేనన్నట్టుగా భర్త వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. గ్రామస్తులను బెదిరించడం, దురుసుగా మాట్లాడటం, ఇబ్బందులకు గురిచేయడం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచ్ భర్త తీరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి ఈ మేరకు పాల్వంచ మండల ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. పశువులను రహదారిపై కట్టివేయడం తో పాటు, పశువుల వ్యర్థాలను రోడ్డుపైనే కుప్పలుగా వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.

### ఫిర్యాదు చేస్తే ఇంటికే వచ్చి గొడవా?

తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని వారి ఇళ్ల వద్దకు వెళ్లి గొడవలకు దిగుతూ, దుర్భాషలాడుతూ మానసికంగా వేధిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై పశువులను కట్టివేయడం, వ్యర్థాలను పడేయడం వల్ల వర్షాకాలంలో పారిశుధ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులు వెంటనే స్పందించాలి

ఇదే సమస్యను గతంలో కూడా సంబంధిత అధికారులకు విన్నవించటం జరిగింది



. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవ పరిస్థితులను గుర్తించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరారు.

### సర్పంచ్ ఎవరు.. పెత్తనం చేసేది ఎవరు?

పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ ఒకరు ఉండగా, ఆమె భర్తే సర్పంచ్ మాదిరిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రజలు ఎన్నుకున్న పదవికి సంబంధించిన అధికారిక బాధ్యతలు ఎవరివి? నిర్ణయాలు ఎవరు తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలు గ్రామంలో చర్చకు దారితీస్తున్నాయి. సర్పంచ్ పదవి భార్యదే అయినప్పటికీ.. "నేనే సర్పంచ్" అన్న రీతిలో వ్యవహరించడం ఏమిటని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### మారకపోతే ఉద్యమమే!

సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారశైలి కొనసాగితే నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలన ప్రజల కోసం ఉండాలి కానీ.. వ్యక్తిగత పెత్తనానికి వేదికగా మారకూడదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సోములగూడెం పంచాయతీలో నెలకొన్న వివాదానికి తెరదించాలని కోరుతున్నారు. గ్రామంలో మందు అమ్మటానికి వీలు లేదు అని ఏకపక్షంగా సర్పంచ్ భర్త సాటింపు వేయించి గ్రామంలో కిరాణా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే దుకాణదారులను పిలిపించి నేను చెప్పిందే వేదం నన్ను కాదు అని మందు అమ్మితే మీ అంతు చూస్తా కేసులు పెట్టిస్తా అని బెదిరించి మీరు మందు అమ్మడానికి వీలు లేదు నా మాట వినాల్సిందే అని హుకుం జారీ చేసి పదవ తారీకు వరకు ఉన్న మందు అమ్ముకోండి తర్వాత అమ్మడానికి వీలు లేదు ఇది సర్పంచిగా నా ఆర్డర్ అని బెదిరించినట్లు ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాట వినకపోతే ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ఉండేది నేనే రైతు బంధు రేషన్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు రాకుండా ఆపేస్తానని బహిరంగంగానే బెదిరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి గ్రామస్తులందరూ ఏకపక్షంగా ఒకే మాట మీద ఉండి ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేమి పద్ధతి అని చర్చించుకుంటున్నారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాటం

## పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండ సెంటర్ నుంచి వరంగల్ క్రాస్‌రోడ్డు వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్లకార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు అధైర్యపడవద్దని, వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కందాల భరోసా ఇచ్చారు. యూత్ డిక్లరేషన్ అమలు చేసే వరకు పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మండలాల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, బాశబోయిన వీరన్న, నాయకులు పేరం వెంకటేశ్వర్లు, ముత్యం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.







స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో

# గురుపూజోత్సవం

**ఖమ్మం, (జనంసాక్షి) :**

స్థానిక శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ శీమతి కొండా కృష్ణవేణి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రధమ పౌరుడిగా సేవలందించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడంటూ, జ్ఞానసమ్ము? నిర్మాతలైనా ఉపాధ్యాయులందరికి అభినందలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శీనగర్ యాజమాన్యం మరియు విద్యార్థులు టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎంతో గౌరవంతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి పట్ల అభిమానాన్ని చాటి ఉపాధ్యాయ బృందాన్ని పోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్ యువత

## నామ, పువ్వాడ నేతృత్వంలో పోరుబాట

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నామ నాగేశ్వరరావు ధ్వజం
- యువత ఏకమై ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి: పువ్వాడ అజయ్‌కుమార్

**చింతకాని, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరం, మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలంగాణ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. మూడేళ్లలో ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ఆ దిశగా ప్రభుత్వం సాధించింది శూన్యమన్నారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 చొప్పున మహాలక్ష్మి పథకం కింద ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. ఆడపిల్లలకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.




### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

విద్యార్థులకు సంబంధించిన రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా కాలయాపన చేస్తోందని నామ ఆరోపించారు. బకాయిల కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

### రైతులను కాంగ్రెస్ మోసం చేసింది

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల ఖాతాల్లో నేరుగా రూ.లక్ష కోట్లను జమ చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, పంటల కొనుగోళ్లు, ఎరువుల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉండేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఆయా పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.

### కేసీఆర్‌పై విమర్శలు అర్ధరహితం

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం అర్ధరహితమని నామ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్‌తో కలిసి తాను కూడా పార్లమెంట్‌లో పోరాడిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.

### సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను యువత సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నామ పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రభుత్వ హామీలు, అమలు తీరుపై చర్చలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జెన్‌జీ యువత ఏకమై ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.



# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాల బోధన

**ఖమ్మం సెప్టెంబర్ 5, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవంను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రత్యేక వస్త్రధారణలో డిఈఓ గా, హెడ్మాస్టర్ గా పలు సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా, పిఈటిలుగా,అటెండర్ గా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలను బోధించారు.
తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకోవడానికి స్వయం పాలన దినోత్సవం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్న తీరును స్వయంపాలన దినోత్సవం ద్వారా తెలియజేశామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్ది, భారత రెండవ రాష్ట్రపతిగా విధులు నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరినీ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇంటితో పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం

## సర్పంచ్ రామావత్ చిరంజీవి చేతుల మీదుగా రేటేజు సత్తయ్య కుటుంబ గృహప్రవేశం

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో దోహదపడుతోందని గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి అన్నారు.అంగడిపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు రేటేజు సత్తయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రమావత్ చిరంజీవి నూతన గృహంలో గృహప్రవేశం నిర్వహించి, కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.రేటేజు సత్తయ్య కుటుంబానికి నూతన గృహం లభించడం సంతోషకరమైన విషయమని,నూతన ఇంట్లో వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు,పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు, ప్రజలు, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు పాల్గొని సత్తయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.





# బోటని బాలాజీ ఒమేగా స్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**దమ్మపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** దమ్మపేట స్థానిక బోటని బాలాజీ ఒమేగా స్కూల్‌లో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ దమ్మపేట లయన్స్ క్లబ్,వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి.గురువుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనంతరావు,కరస్పాండెంట్ నర్సన్, డైరెక్టర్ బాలాజీ,ధారా మల్లికార్జునరావు,అత్యం వెంకటేశ్వరరావు,కోఆర్డినేటర్ సుధాకర్,నాజియా సుల్తానాతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సీఎం పర్యటన సందర్బంగా అర్వపల్లిలో బీ ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఉదయం స్థానిక అర్వపల్లి పోలీస్ స్టేషన్ లో ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.?ఈ సందర్భంగా దావుల వీరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శిం చారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి కరెంట్ సరఫరాపై ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల మల్లేష్ ముదిరాజ్, పార్టీ నాయకులు కడారి నరేష్, పులిచర్ల ప్రభు, మామిడి సైదులు, ఎల్లముల శ్రీకాంత్, మనుబోతుల నరేష్, దావుల గోపాల్, కడారి రాంబాబు, బింగి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**సూర్యాపేట(జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో ఉస్తెల నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన వీరోచిత పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.భూమి, భుక్తి, విముక్తి కోసం 4 వేల మంది పోరాడిన అమరవీరులు త్యాగాలు చేసి 10 లక్షల ఎకరాలు భూమి పంచి 3 వేల గ్రామాలు విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలు స్థాపించిన ఘనత సాయుధ పోరాటానికి ఉందని గుర్తు చేశారు.నేటి తరానికి వారు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జిల్లాలో వారి స్మృతులు, గుర్తులు నేటికీ ప్రత్యక్ష సాక్షంగా నిలిచాయని అన్నారు.రైతులు, కార్మికులు, కర్షకులు, యువత, మహిళలు ఐక్యంగా పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని జిల్లావ్యాప్తంగా అమరుల త్యాగాలు స్మరించుకుంటూ ర్యాలీలు, బహిరంగ సభలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువకు మంచినీటి కోసం, చెరువులు నింపటానికి పాలేరు వరకు నీటిని విడుదల చేసే ప్రజలను నీటి ఎద్దడి నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యాల్లావుల రాములు, ఎల్లంల యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, బూర వెంకటేశ్వర్లు, నంద్యాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికల వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్05 (జనం సాక్షి):** మైనర్ బాలికపై యువకుని వేధింపులు ఎక్కువ అవ్వడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సంఘటన మండల పరిధి జగన్నాధపురం లో చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగన్నాధపురం గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన రమేష్(32) కొద్దికాలంగా వేధిస్తున్నాడు. బాలిక తల్లిదండ్రులుకు తెలిపింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సురేష్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్యకు మాతృవియోగం..

**కనగల్లు, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** మండలంలోని దోరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయితగోనిశంకరయ్య మాతృమూర్తి అయిత గోని రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనూప్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ఆర్టిఏ జిల్లా సభ్యులు కే రాజిరెడ్డి, ఆత్మ చైర్మన్ గోలి జగాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ బక్క ఎల్లమ్మ లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట లింగాలగూడెం సర్పంచ్ కదిరే సైదులు, ఉప సర్పంచ్ నరేష్, బక్క రాజశేఖర్, ఏమి రెడ్డి వెంకట్ రెడ్డి, సైదులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# ఉపాధ్యాయ వృత్తిలో జాతీయస్థాయి ప్రశంస పత్రం

**కోదాడ,( జనం సాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని వర్త్ వెల్నెస్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా ప్రకటిస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసా పత్రము2026 వ సంవత్సరానికి గాను గత 25 సంవత్సరాలనుండి ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభ చాటుతున్న కోదాడ పట్టణానికి చెందిన దొంతు నాగమణి కి లభించింది.ఈ సందర్బంగాశ్రీ గురుకులం పాఠశాల యాజమాన్యం మరియు ఎడ్యుక్లబ్ ఫౌండేషన్ సీఈఓ రమారవీందర్ మరియుఎండీ బత్తిని పరమేష్ గౌడ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ తదితరులు ప్రశంసించారు. జాతీయస్థాయిలో ప్రశంస పత్రం పొందినందుకు వివిధ పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులు అభినందించారు.



# మారెళ్లపాడు పరుగులు.. రైతుల పంటలకు నీటి భరోసా

○ ట్రయల్ రన్‌కు సర్వం సిద్ధం.. తుమ్మలచెరువుకు త్వరలో నీరురైతులకు నీళ్లు అందించడమే లక్ష్యం..

○ మారెళ్లపాడు పరుగులు.. రైతులకు సాగునీటి భరోసా పనులతోనే సమాధానం ఇస్తాం: ఓరుగంటి రమేష్‌బాబు

**అశ్వాపురం, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు అనుసంధానంగా చేపడుతున్న మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తూ ప్రాజెక్టును త్వరగా రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. మారెళ్లపాడు లిఫ్ట్‌కు ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయని, మంత్రులను ఆహ్వానించి పంపులను ప్రారంభించి తుమ్మలచెరువుకు నీటిని తరలించే ప్రక్రియ చేపడతామని రమేష్‌బాబు తెలిపారు. వారం రోజుల్లో తుమ్మలచెరువుకు లిఫ్ట్ ద్వారా నీటిని అందించి ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని, దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. తుమ్మలచెరువు బ్యాక్‌వాటర్ కారణంగా మోటార్లు, పైపులకు నష్టం కలగకుండా నీటిని బయటకు పంపించేలా సుమారు 30 మీటర్ల ఎత్తైన టవర్ నిర్మిస్తున్నామని, ఇది ప్రాజెక్టు భద్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని రమేష్‌బాబు తెలిపారు. పనుల పురోగతిని తెలుసుకునేందుకు అర్ధరాత్రి వేళల్లోనూ క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరగా పూర్తయ్యేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టు కింద రైతులకు సాగునీరు అందించి రెండు పంటలు పండించే పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుడి, ఎడమ కాలువల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అశ్వాపురం మండలంలోని ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను రమేష్‌బాబు తీవ్రంగా ఖండించారు. రైతులకు సాగునీరు అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులను విమర్శించడం సరికాదన్నారు. "రైతులకు నీళ్లు అందించడమే మా లక్ష్యం. రాజకీయ విమర్శలకు కాదు.. పనులతోనే సమాధానం ఇస్తాం" అని స్పష్టం చేశారు. గతంలో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన అనుమతులు, డీపీఆర్, టెండర్ ప్రక్రియలను పూర్తి చేసి పనులను వేగవంతం చేసిందని రమేష్‌బాబు పేర్కొన్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో



పెట్టుకుని ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధైర్యంగా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. తుమ్మలచెరువు ఆయకట్టులో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే అశ్వాపురం మండలంలో సాగు విస్తీర్ణం పెరిగి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.




### నేడు పాల్వంచలో

## మిలాదున్నబీ కాన్ఫరెన్స్

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్05 (జనం సాక్షి):** మహ్మద్ ప్రవక్త జన్మదిన మాసం రబీఉల్ అవ్వల్‌ను పురస్కరించుకుని పాల్వంచలోని సబ్‌స్టేషన్ సమీపంలో నేడు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు మిలాదున్నబీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు దారుల్ ఉలూం నూరియా హనఫియా హిఫ్జ్ మదర్సా చైర్మన్ ఎండీ యాకూబ్ పాషా తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఒడ్డుగూడెంలోని దారుల్ ఉలూం నూరియా హనఫియా హిఫ్జ్ మదర్సా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య వక్తలు ప్రసంగించడంతో పాటు మదర్సా విద్యార్థులచే నాత్ షరీఫ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ పక్కన మదర్సా అధ్యక్షుడు షేక్ యూసుఫ్ నివాసం వద్ద ఈ కాన్ఫరెన్స్ జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యం కల్పించడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక పరదా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మదర్సా అధ్యక్షుడు షేక్ యూసుఫ్, కోశాధికారి ఇక్బాల్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 9848362129, 8520860785 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

### ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :** నగరంలోని స్థానిక శ్రీనివాసనగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా కోలాహలంగా జరిగాయి. భారత మాజీ రాష్ట్రపతి, మహ నీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పుర స్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు





మాట్లాడుతూ " జాతి నిర్మాణంలో, సమాజానికి మంచి పౌరులను అందించేది ఉపాధ్యాయుడు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థానాలకు చేర్చడంలో గురువుల పాత్ర అతులితమైనదని" అన్నారు. అలాగే "మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో నూతన సాంకేతికతను జోడిస్తూ అహర్నిశలు స్కూల్ అభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులకు, అలాగే ఎస్వీఎం స్కూల్ విద్యార్థులను రాష్ట్ర జాతీయస్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దుతున్న మా ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ " కేవలం పుస్తకాల పరిజ్ఞానమే కాకుండా విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక స్పృహ నేర్పించడమే నిజమైన విద్య అని అలాగే ఉపాధ్యాయుడు స్థానం అత్యున్నతమైనదని, విద్యార్థుల భవిష్యత్తును వెలిగించే దివిటీలు ఉపాధ్యాయులే అని వారి శ్రమ, అంకితభావమే ఎస్వీఎం స్కూల్ సాధిస్తున్న విజయాలకు మూల స్తంభం" అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, డాన్సులు విశేషంగా అలరించాయి. విద్యార్థులు తమ ప్రియమైన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. అనంతరం పాఠశాల తరపున యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చౌటుప్పల్ సెప్టెంబర్ 5(జనం సాక్షి)మున్సిపాలిటీ పరిధిలో నల్గొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న,అడ్వకేట్ గట్టు మొగలయ్య ముదిరాజ్ గార్ల చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ 26 వేల రూపాయల చెక్కును చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి కి చెందిన బోలమోని శంకరయ్య వారి కుటుంబ సభ్యలకు శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో వారు అందజేశారు. వారు మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్క బీసీ ప్రజలు భాగస్వాములు కావాలని, పేద వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసే విధంగా మా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుందని తెలిపారు



# ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్య శాఖ కొరడా

○క్యూర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

○ఆర్ఎంపీ రెఫరల్స్‌కు బెడ్లు కేటాయిస్తే చర్యలు తప్పవు: డా. రామారావు

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీల్లో భాగంగా శనివారం క్యూర్ మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్లు, డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ అర్హత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది అంశాలను స్పష్టం చేశారు.

**ఆర్ ఎం పి రెఫరల్స్‌పై నిషేధం:** ఆర్.ఎం.పి ల ద్వారా వచ్చే రెఫరల్ కేసుల కోసం ప్రత్యేకంగా ఎలాంటి బెడ్స్ కేటాయించరాదు. నిబంధనలు అతిక్రమిస్తే ఆసుపత్రిపై చట్టపరమైన చర్యలు తప్పవు. బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ: ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనల ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, పారవేయాలని,.

**బోర్డుల ప్రదర్శన:** రోగుల సౌకర్యార్థం డాక్టర్ల సమయపాలన మరియు చికిత్స రుసుము వివరాల చార్టులు అందరికీ కనిపించేలా తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని,

చట్ట నిబంధనలు: ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి నిబంధనలను నూటికి నూరు శాతం పాటించి, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని,ఈ తనిఖీ కార్యక్రమంలో సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజేంద్ర, క్యూర్ హాస్పిటల్ ప్రతినిధులు డా. రామకృష్ణ, పాషా తదితరులు





## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా మిన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**చంద్రుగొండ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చంద్రుగొండ మండలంలోని 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లోకెల్లా మిన్న అని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారి జీవితాలకు సరైన దిశానిర్దేశం చేసే



బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తారని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం సమాజ బాధ్యత అని, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారి సేవలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 5(జనంసాక్షి)** మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ఎంఈఓ శ్రీకే శాంతారావు,ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ సీనియర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క భవిష్యత్తు తీర్చిదిద్దే క్రమంలో ఎంతో కష్టపడి పని చేస్తూ వారి యొక్క భవిష్యత్ తరాలకు బాటలేస్తున్నారని కొనియాడారు. మండల విద్యాధికారి శాంతారావు,మర్కోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి బాబు లాల్, ఉపాధ్యాయ వృత్తి ఒక గౌరవ ప్రదమైనటువంటి వృత్తి అన్ని రంగాలలోని నిపుణు లను తయారు చేయగలిగే ఒక. మహోత్తరమైనటువంటి. ~రుతరబాధ్యత ఉపాధ్యాయ వృత్తి ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వంగా ఉంటూ మా వంతుగా శాయశక్తుల ప్రయత్నం చేస్తూ ఎంతో మంది విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బాటలు



వేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు కే మమతా రాణి,ఏ జి హెచ్ ఎస్ అనంతోగు, ఇర్ప బాలకృష్ణ ఎస్ ఏ బయోసైన్స్ మర్కోడ్ వి కోటేశ్వరమ్మ,ఎస్ ఏ ఫిజిక్స్ జెడ్ పి హెచ్ ఎస్ ఆళ్లపల్లి,కే శారదామని,ఎస్ఏ ఫిజిక్స్ జెడ్పిహెచ్ఎస్ మర్కోడు,సిహెచ్ సుధారాణి,ఎస్ ఏ సోషల్ కేజీబీవీ అల్లపల్లి,కే లాలయ్య,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఏపీఎస్ అనంతోగు టి నాగు,ఎంపిపిఎస్ లొద్ది గూడెం జి కవిత,ఎస్ జి టిఎంపీపీ ఎస్ వలసల బి ఈర్లాల్,ఎస్ జి టి జిపిఎస్ ఎలక బంధం ఏ స్వరూప,జిపిఎస్ ఆర్ సి గుంపు. పైన తెలిపిన వారిని మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రధాన బాధ్యులు ఏటీఏ రాష్ట్ర ముడిగసమ్మయ్య,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు,టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హథీరాం,పి ఆర్ టి యు మండల బాధ్యులువీరన్న,టీఎస్ పి టి ఎఫ్ మండల అధ్యక్షులు,ఇస్లావత్ నరేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోతు బోజ్యా,టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి,అగ్గి రామ కృష్ణ,మండల అధ్యక్షులు చందర్ రావు టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ముత్తయ్య అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరుస కోళ్ల దొంగతనాలు!

- మేకల చోరీల తర్వాత కోడి పుంజులపై కన్ను
- రాజపురం, నామవరంలో వరుస ఘటనలు.. ఆందోళనలో పల్లె ప్రజలు
- రాత్రి గస్తీ పెంచి దొంగలను పట్టుకోవాలని డిమాండ్

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 5, జనంసాక్షి** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరుసగా కోడి పుంజుల చోరీలు జరుగుతుండటంతో పల్లె ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఇళ్ల పరిసరాల్లో ఉంచిన కోడి పుంజులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరిస్తుండటంతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది.

**మేకల చోరీలతో మొదలై.. కోళ్ల వరకు**

గత వారం రోజుల క్రితం పెంట్లం గ్రామంలో మేకలు చోరీకి గురైన ఘటన మరువకముందే.. తాజాగా కోడి పుంజుల చోరీలు వెలుగులోకి వస్తున్నాయి. గత నాలుగు రోజుల క్రితం రాజపురం గ్రామంలో మూడు ఇళ్లలో కోడి పుంజులు అపహరణకు గురైనట్లు గ్రామస్థులు తెలిపారు.

**నామవరంలో ఐదు కోడి పుంజులు మాయం**

రాజపురం ఘటన మరువకముందే నామవరం గ్రామంలో శుక్రవారం రాత్రి రెండు ఇళ్లలో ఐదు కోడి పుంజులను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. వరుస ఘటనలతో రాత్రి వేళల్లో తమ ఇళ్ల పరిసరాల్లో ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**సీసీ కెమెరాలు లేకపోవడంతో..**

గ్రామాల్లో సీసీ కెమెరాల వ్యవస్థ లేకపోవడం కూడా దొంగలకు అనుకూలంగా మారుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఇళ్లలోనే వరుసగా చోరీలు జరుగుతుంటే.. గ్రామాల లోపలి ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసు గస్తీ పెంచాలని వేడుకోలు**

వరుస చోరీలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై నిఘా పెట్టడంతో పాటు, చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కూడా ప్రజలు కోరుతున్నారు.

## మలేషియాలో నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్- 05 ( జనంసాక్షి)** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా తెలంగాణకు చెందిన అర్హత కలిగిన నైపుణ్యం, అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులకు మలేషియాలో నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మలేషియాలో నిర్మాణ రంగంలో వివిధ ఉద్యోగ విభాగాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ రంగంలో హెవీ వర్క్, పైప్ వెల్డర్, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులు, ఎక్కవేటర్, బ్యాక్ హో ఆపరేటర్ వంటి ఉద్యోగ విభాగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హెవీ వర్క్ ఉద్యోగాలకు కష్టతరమైన, ప్రమాదకర మైన, క్లిష్టమైన పనులు చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. పైప్ వెల్డర్ ఉద్యోగానికి ఆమోదించబడిన వెల్డింగ్ పద్ధతుల ద్వారా పైపులను వెల్డింగ్ చేయగల నైపుణ్యం ఉండాలని, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులకు రీబార్‌ను కట్ చేయడం, బెండ్ చేయడం, ఫిక్స్ చేయడం వంటి పనుల్లో నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ ఉద్యోగానికి తవ్వకం, ట్రెంచింగ్, భూమి పనులను నిర్వహించగల నైపుణ్యం ఉండాలని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హత ఉద్యోగానికి అనుగుణంగా పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా ఐటీఐ ఉత్తీర్ణతగా ఉండాలని పేర్కొన్నారు. వయోపరిమితి 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఫ్రెషర్స్‌కు నెలకు సుమారు 1,700 మలేషియా రింగిట్‌లు, భారత కరెన్సీలో సుమారు రూ. 40,298 వరకు జీతం లభిస్తుందని తెలిపారు. అనుభవం ఉన్న అభ్యర్థులకు నెలకు 1,800 నుంచి 2,000 మలేషియా రింగిట్‌లు, భారత కరెన్సీలో సుమారురూ. 42,668 నుంచి రూ. 47,409 వరకు జీతం లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సూచించారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 08035524946 నంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీచైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ



సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాల అసెంబ్లీని నడిపించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల మాట్లాడుతూ, "గురువంతే గుణమున మిన్న గురువుకి సాటి ఇక ఏముందన్నా" అంటూ గురువుల గొప్పతనాన్ని, సమాజంలో వారి విశిష్ట పాత్రను వివరించారు. అలాగే అసమాన విద్యావేత్త, గొప్ప మేధావి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జోన్ ఏజీఎం వీరయ్య మాట్లాడుతూ గురువు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి మాత్రమే కాదని, మనలోని అజ్ఞానమనే చీకట్లను తొలగించి జ్ఞాననేత్రాన్ని ప్రసాదించే మహనీయుడని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన నైతిక విలువలను ఆచరిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగడమే మనం వారికి ఇచ్చే అసలైన గురుదక్షిణ అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ప్రైమరీ ఇన్‌ఛార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం , పి.పి.టి ఇన్‌ఛార్జ్ బండారు గిరీష్ , ఉపాధ్యాయులు శిరీష, భావన, భవాని,చందన, జనిత, శ్రావణి , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పార్టీ కార్యాలయం

### కాచిరాజుగూడెంలో సీపీఐ(ఎం) కార్యాలయ భవనానికి శంకుస్థాపన



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
కాచిరాజుగూడెంలో సీపీఐ(ఎం) నూతన పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. అమరజీవి చల్లపల్లి సీతమ్మ భవనంగా నిర్మించనున్న ఈ కార్యాలయానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి పొన్నం భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయం కేవలం భవనం కాదని, ప్రజా సమస్యలపై పోరాటాలకు కేంద్రంగా నిలవాలని అన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచికంటి రాంకిషన్‌రావు ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. కార్యాలయానికి స్థలం విరాళంగా ఇచ్చిన చల్లపల్లి సీతమ్మ సేవలను కొనియాడారు. భవన నిర్మాణం కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సహకారంతో పూర్తిచేసి ఉద్యమ కేంద్రాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వర రావు, ప్రజానాట్యమండలి నాయకులు నందిగామ కృష్ణ, సీనియర్ నాయకులు కే.నర్సయ్య, సర్పంచులు వేగినాటి విజయ్‌కుమార్, మాలోత్ హరి, ఆరెంపుల రమాదేవి, పొన్నం వెంకటరమణ, అద్దంకి తిరుమలయ్య,లెనిన్ శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఉషా మాధురి

### విద్యార్థుల అభ్యున్నతికి అందిస్తున్న సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి సమగ్ర ప్రగతికి విశేష కృషి చేస్తున్న నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుడారపు ఉషా మాధురికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసింది. ఉపాధ్యాయ వృత్తిలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఆమెను ఎంపిక చేసింది. భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా ఉషా మాధురి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల అభ్యున్నతే తనకు ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉషా మాధురి విద్యార్థులలో విద్యాపరమైన ప్రతిభను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి తగిన మార్గనిర్దేశం చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు. ఉషా మాధురి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల నలంద పాఠశాల కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో మరింత స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు.

## గోదావరి జలాలను వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలి

**కల్లూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**



వర్షాలు లేక వరి పొలాలు తీవ్రంగా ఎండిపోతున్నాయని, వెంటనే గోదావరి జలాలను విడుదల చేసి పంటలను, రైతులను కాపాడాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలు సమృద్ధిగా అందు తాయనే ఆశతో రైతులు ఎంతో వ్యయప్రయాసలకోర్చి వరి పంట సాగు చేశారని తెలిపారు. అయితే, ప్రభుత్వం పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీరు అందక పొలాలు బీటలు వారుతుంటే రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎగువ నుంచి గోదావరి నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో సింగరేణి విధ్వంసం

### టి బి జి కె యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ



**మణుగూరు, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని, వెయ్యి రోజుల ప్రజా పీడన అని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ విమర్శించారు. శనివారం ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్-2 వద్ద ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కాపు కృష్ణ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి సంస్థలో పురోగతి కంటే విధ్వంసం, వినాశనమే కనిపిస్తోందని అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలే ఈ శతాబ్దపు అతిపెద్ద మోసమని ఆయన ధ్వజమెత్తారు.కేసీఆర్ పాలనలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, అమ్మకాలు, లాభాలు, బోనస్‌లు, కార్మిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో చరిత్రలోనే అత్యున్నత స్థాయికి చేరిందని ఆయన పేర్కొన్నారు. కార్మికులు బిఆర్ఎస్ పాలనలో సంక్షేమంలో స్వర్ణయుగాన్ని చూశారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి వంద శాతం ఇన్‌వాలిడేషన్ చేస్తామని, బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, కార్మికులకు సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం అందిస్తామని, ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు కల్పిస్తామని హామీలు ఇచ్చారని అన్నారు.
అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, కార్మికుల నోట్లో మన్ను కొట్టే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కార్మికులు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో నల్ల నేలపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని కాపు కృష్ణ అన్నారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

సింగరేణి కార్మికుల సమస్యలపై ఆయన పలు డిమాండ్లను ప్రభుత్వ, యాజమాన్యాల ముందుంచారు.నెలలో మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలి. వంద శాతం ఇన్‌వాలిడేషన్ అమలు చేయాలి.సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి.150 మస్టర్ల నిబంధనను ఎత్తివేయాలి.కార్మికుల డిస్మిస్‌లను నిలిపివేయాలి.సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి.బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి.అలవెన్స్‌లపై విధించే ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించాలి.మైనింగ్, ఈ ఎం ఈ పి ఆపరేటర్లకు సర్ఫేస్‌లో అదే ఉద్యోగాన్ని కల్పించాలి.మారుపేర్ల సమస్యను పరిష్కరించాలి.ప్లే డేలో ఎన్-1 పీహెచ్డీసిలో 50 శాతం విధానాన్ని ఎత్తివేయాలి.కొత్త అండర్‌గ్రౌండ్ గనులను ప్రారంభించాలి.
ఖాళీల ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలి.ఇంటర్నల్ క్లరికల్ పరీక్ష నిర్వహించాలి.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం, ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర రావు, సెంట్రల్ బ్రాంచ్ నాయకులు జంగం రాజ్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, మురళీకృష్ణ, బద్దుల ప్రవీణ్, కమటం పరమేశ్, సాంబార్ రాజశేఖర్, పి.కె. నాగరాజు, చిరుత వెంకటేశ్వర్లు, పద్దం శ్రీనివాస్, గూగులోత్ రమేష్ నాయక్, కోన వెంకటేష్, సర్వే నరేష్, తక్కీ, కటారి ప్రసాద్, బీరయ్య, ఇమ్రాన్, తన్నీరు లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు కుర్రీ నాగేశ్వరరావు, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నర్సయ్య, అక్కి నరసింహారావు, భోశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయమే గురువులకు అసలైన బహుమతి

### గురుపూజోత్సవం సందర్భంగా మండల విద్యాధికారిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి

పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):
విద్యార్థుల విజయమే గురువులకు లభించే అసలైన బహుమతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి అన్నారు.శనివారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మండల విద్యాధికారి దన్నే రాజు ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు.గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తూటిపల్లి సత్తెమ్మ నాగేష్,శేఖర్ గౌడ్,గిరి, సత్యనారాయణ, రామాంజి,ఎమ్.ఆర్.సి సిబ్బంది ప్రేమ్ సాగర్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో గంజాయి స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు..

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్05 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచపట్టణ శివారు ప్రాంతాల్లో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మైనర్లను పాల్వంచ టౌన్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.12,500 విలువైన 250 గ్రాముల గంజాయితో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.? పోలీసుల కథనం ప్రకారం శనివారం రోజున పాల్వంచ టౌన్ పోలీసులు సీతారామపట్నం గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు 17 ఏళ్ల బాలురు అనుమానాస్పదంగా కనిపించారు. అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి బయటపడింది. విచారణలో వారు ఈ గంజాయిని ఒడిశా ప్రాంతం నుంచి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించడంతో పాటు స్వయంగా వినియోగిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.ఈ మేరకు బాలురపై ఔఆఖూ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు టౌన్ పోలీసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ టి నాగరాజు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి రవాణా, విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఓటరు జాబితా సవరణను సద్వినియోగం చేసుకోవాలి

**○తహసిల్దార్ లాల్ బహుదూర్ ○బోగారంలో సర్ పై అవగాహన సదస్సు**



**రామన్నపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ లాల్ బహుదూర్ సూచించారు. శనివారం మండలంలోని బోగారం గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల తహశీల్దార్ లాల్ బహుదూర్, ఆర్ఐ శోభ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 5 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక డ్రైవ్‌ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఫారమ్-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఓటరు కార్డులో తప్పులు లేదా చిరునామా మార్పులు ఉన్నవారు ఫారమ్-8 ద్వారా సవరణలు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ వో లు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి సుధా, జీపీఓ లక్ష్మి దేవి, బిఎల్ఓ లు గాదె విమలమ్మ, జెల్ల రఘు రాములు , గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ సౌకర్యానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి, జాతీయ రహదారి 65కు సమాంతరంగా రైల్వే కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛను నెరవేర్చాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 23వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో మలిదశ ఉద్యమకారులు పాల్గొనగా వారికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కోసం చేస్తున్న ఉద్యమాన్ని గల్లి నుంచి ఢిల్లీ దాకా తీసుకపోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ దీక్షలకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సూర్యాపేట మీదుగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై, రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్, జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు చీకూరి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. 23వ రోజు దీక్షలో మలిదశ ఉద్యమకారులు సట్టునాగయ్య రమణాచారి, వెలుగు వనితక్క, చకిలం రవి ప్రసాద్, మామిడిశెట్టి అంజయ్య, దొండ శ్రీను, లింగంపల్లి మురళి, ఎస్ కె సలీం, గొనె విజయ, వీరమనేని సత్యనారాయణ రావు, నోముల ఉమాదేవి, అయూబ్ పాషా, దువ్వగిరి మేడబోయిన గంగయ్య, సికిందర్, దారా నళిని, మాచర్ల రామ లక్ష్మమ్మ, సట్టు మహేశ్వరి, సుజాత, ఎరకచర్ల శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల సాగుతోనే రైతులకు లాభాలు

**○కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, ఏఓ ముత్యాల నాగరాజు**

**○వరికి రూ.500 బోనస్ కావాలంటే ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**

**○పంతంగి రైతు వేదికలో అవగాహన సదస్సు**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని రైతు వేదికలో ఆత్మ సౌజన్యంతో మీ సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల పంటల్లో తెగుళ్లు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్, బ్యాక్టీరియల్ ఎండాకు తెగులుకు స్ట్రెప్టోమైసిన్ లేదా అగ్రిమైసిన్ పిచికారీ చేయాలన్నారు. వానకాలం కోతల అనంతరం జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న వేస్తే బేబీ కార్న్‌తో పాటు మిగిలిన గడ్డిని ఇథనాల్ పరిశ్రమలకు విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పత్తిలో బెట్ట నివారణకు మల్టీ-కె లేదా యూరియా, కందిలో పూత రాలకుండా ప్లానోఫిక్స్ వాడాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఆకుకూరలు, ఆరుతడి పంటలు వేసుకోవాలని, నువ్వుల విత్తనాలు కరీంనగర్ పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఆత్మ పిడి దేవ్ సింగ్ మాట్లాడుతూ ఎల్ నినో భవిష్యత్తులో తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్నందున సాగు, తాగునీటి కొరత ఏర్పడవచ్చునని, కాబట్టి వరి బదులు ఆరుతడి పంటలనే వేయాలని కోరారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే పెట్టుబడి తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఏఓ ముత్యాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల సన్న వరి ధాన్యాలకు రూ.500 బోనస్ పొందాలంటే రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద ఆధార్, భూమి వివరాలతో ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలన్నారు.





కేవీకే, యూనివర్సిటీలు లేదా సొంత విత్తనాలు వాడిన వారు నేరుగా ఏఈఓను కలసి దరఖాస్తు చేసుకోవాలని, లేదంటే బోనస్ వర్తించదని స్పష్టం చేశారు. ఫ్రేమ్ వర్క్ ఫెర్టిలైజర్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తూ, యూరియాను అనవసరంగా నిల్వ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కాటుక వెన్నెల, శంకరయ్య, వీణ కుమారి, స్థానిక రైతులు పాల్గొన్నారు.




## గురువుల సేవలు చిరస్మరణీయం

**ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

**జనంసాక్షి, మిర్యాలగూడ:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌అన్నారు . శనివారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గురువు దేవుడితో సమానమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని శంకర్‌నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, హెడ్‌మాస్టర్ లాలునాయక్, ఉపాధ్యాయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కేతావత్ జవహర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, కొండా లక్ష్మణ్, ప్రవీణ్, బొంగర్ల వినోద్, వేణు, సైదులు, అభి, శివ, దైద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జే.అరుణ



**తుర్కపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న జె.అరుణ పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్యను పెంచారు. పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 05 తేదీన జె. అరుణ ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునీగా గుర్తించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు, జిల్లా విద్యాధికారి బిక్షపతి ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తో పాటు మెమెంటో ను అందజేసి ఘనంగా సన్మానించారు.. అరుణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునీగా అవార్డు అందుకున్నందుకు గాను మండల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల పేర్కొన్నారు. ట్రినిటీ హైస్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. గురువు స్థానానికి ఆయన తెచ్చిన గౌరవానికి గుర్తింపుగానే ఆయన జన్మదినాన్ని మనం ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, కోఆర్డినేటర్లు ఎం. శివరాణి, శివాని, నీరజ, మంజుల, స్వప్న, కొండమ్మ, జ్యోతి, సబిత, లోకుమారి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి వేషాదరణలో ముస్లిం బాలుడు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మత సామరస్యాన్ని చాటుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఒడ్డుగూడెంనికి చెందిన చిన్నారి ముస్లిం బాలుడు చోటు బాబు శ్రీకృష్ణుడి వేషధారణలో అందర్నీ అలరించాడు. ఈ అరుదైన మరియు అందమైన దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.





## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో అంబరాన్నంటిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
మండల పరిధిలోని అయ్యన్నపాలెంలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా నృత్యాలు, గీతాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లత మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకునే గొప్ప రోజని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, విలువలు, మంచి నడవడికను నేర్పాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారు చూపించే మార్గంలో నడవాలని అన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించడమే ఉపాధ్యాయుల సేవలకు నిజమైన ప్రతిఫలమని సిస్టర్ లత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మార్టీనా కోఆర్డినేటర్ ఆఫ్రిది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం








**కల్లూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**
కల్లూరు మండలంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన టీఎస్‌యూటీఎఫ్ సంఘ బాధ్యులు, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం. వెంకటేశ్వర్లు ఎం.డి. రహీం ,రాజేష్ లను మర్యాదపూర్వకంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి నివేదిత కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను అభినందించారు. అలాగే పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా నారాయణపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు సందర్శించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన శ్రీ వి. నాగమణి ని మర్యాదపూర్వకంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులందరినీ ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు అభినందించారు. వారి సేవలు తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. విజయ్ కుమార్ మండల కోశాధికారి బానోతు కృష్ణా నాయక్ టి. రాంబాబు , జి. సుధీర్ తో పాటు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి సెప్టెంబర్ (05)**
మండలం లో ని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జీడి నరేష్ భార్య జీడి మంజుల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు శనివారం రోజున వారి కుటుంబాని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ తరపున 5000రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జీడీ ఎలందర్ మరియు ఉపసర్పంచ్ బత్తిని నరేష్, మరియు ఎగ్గిరి యాదగిరి ఎండీ యూసుఫ్ సుగురి హరిబాబు పందుల సుధాకర్ పోకల రామచంద్రు గజ్జెల్లి పరమేష్ జీడీ పరుశరాములు పందుల శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు -ఎస్సై చలికంటి నరేష్



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హుజూర్ నగర్ పట్టణ ఎస్సై చలికంటి నరేష్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండలంలో, పరిసర ప్రాంతాల్లో ఎలాంటి కార్యక్రమాలకైనా డీజే సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదని ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ప్రశాంతతకు, విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారికి ఇబ్బందులు కలిగించే విధంగా అధిక శబ్దంతో డీజేలు నిర్వహించరాదని సూచించారు. అనంతరం ఎమ్మార్వో ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసి పూచికత్తు పై విడుదల చేయడం జరిగింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు కూడా నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు.

## మండల నాయకత్వానికి కేటీఆర్ అభినందనలు

### భవిష్యత్ అధికారం మనదేనంటూ నాయకత్వానికి భరోసా

**పెనుబల్లి, సెప్టెంబరు 5 (జనంసాక్షి)**
కాంగ్రెస్ 1000 రోజుల పాలనా వైఫల్యాలపై రోజుకో తీరున సత్తుపల్లి యోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ ఎం ఎల్ ఏ సండ్ర వెంకటవీరయ్య దిశానిర్దేశంతో నిరసన కార్యక్రమాలు చేస్తున్నందుకు మండల నాయకత్వాన్ని రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్లకు వేర్వేరుగా కేటీఆర్ ఫోన్ చేసి మండల నాయకత్వానికి కూడా తన అభినందనలు తెలపాలని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ పిలుపుతో ఈనెల 2 నుంచి 8వ తేదీవరకు 1000 రోజుల కాంగ్రెస్ పాలన, 420 హామీల అమలుకు సంబంధించి నిరసన కార్యక్రమాలు చేయాలని చెప్పడంతో స్థానిక మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు అందరూ ఒకతాటిపై నిలబడి నిరసనలు చేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడం గొప్ప విషయమన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులతో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన నిరసన ర్యాలీ విజయవంతం కావడానికి మీ అందరి కృషి గొప్పదని కేటీఆర్ వారిని అభినందనలతో ముంచెత్తారు. ఇదే చొరవతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజలపక్షానే ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో అందరూ సమిష్టిగా కృషిచేయాలన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**జాజిరెడ్డిగూడెం మండలం జనంసాక్షి సెప్టెంబర్ (05)**
అర్వపల్లి తో పాటు మండలంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అలాగే అర్వపల్లి పీఎం శ్రీ జెడ్పి హెచ్ ఎస్ లో ఉపాధ్యాయులను సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్, హెచ్ ఎం పి. మల్లేష్ లు సన్మానించారు. అలాగే కాసర్లపహాడ్ జెడ్పి ఎచ్ ఎస్ ఎం పి పి ఎస్ కోడూరు, యూపీ ఎస్ అర్వపల్లి, కేజీ బీ వీలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎచ్ ఎం లు పోలోజు నర్సింహా చారి, డబ్బేటి యాదగిరి, రాంసింగ్, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోటస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

○ రోగులకు ప్రత్యేక వైద్య సేవలందించిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రశాంతి

○ రూ. 100 కే నెలకు సరిపడా షుగర్, బీపీ మందుల పంపిణీ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా నగరంలోని ప్రముఖ 'లోటస్ హాస్పిటల్' అందిస్తున్న సామాజిక వైద్య సేవలకు విశేష ఆదరణ లభిస్తోంది. సీపీఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడెపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే) ఆధ్వర్యంలో ప్రతినెలా మొదటి శనివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి లోటస్ హాస్పిటల్ సంపూర్ణ సౌజన్యం అందించింది. ఈ శిబిరంలో లోటస్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రశాంతి పాల్గొని రోగులకు విశిష్ట వైద్య సేవలు అందించారు. శిబిరానికి భారీగా తరలివచ్చిన రోగులను ఆమె ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడీ, మెదడు సంబంధిత సమస్యలతో పాటు ఇతర వ్యాధులపై రోగులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు.

**రూ. 100 కే నెలకు సరిపడా మందులు..**
పేద, మధ్యతరగతి ప్రజలకు భారం తగ్గించే దిశగా లోటస్ హాస్పిటల్ సహకారంతో బీపీ, షుగర్ బాధితులకు కేవలం రూ. 100 కే నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. నాణ్యమైన వైద్యాన్ని సామాన్యులకు సైతం అందుబాటులోకి తెస్తున్న లోటస్ హాస్పిటల్ యాజమాన్యాన్ని, వైద్యులను స్థానిక ప్రజలు, నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో రోగులకు రక్త పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి, లోటస్ హాస్పిటల్ డైరెక్టర్ జె. వెంకన్న బాబు, బీవీకే బాధ్యులు వై. శ్రీనివాసరావు, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ప్రముఖ నాయకులు పడిగల నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగులు రామకృష్ణ, పారుపల్లి ఝాన్సీ, లోటస్ హాస్పిటల్స్ సిబ్బంది సాయికుమార్, నాగరాజు, రాజు, హుస్సేన్, ప్రవళిక, నవ్య తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగ పిల్లలకు అసెస్మెంట్, ఐడెంటిఫికేషన్ క్యాంప్

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
తెలంగాణ సమగ్ర శిక్ష, అలింకో ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓల్డ్ కొత్తగూడెంలోని జెడ్పీహెచ్ఎస్ ఆనందఖని పాఠశాలలో దివ్యాంగ పిల్లల కోసం అసెస్మెంట్, ఐడెంటిఫికేషన్ క్యాంప్ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ శిబిరం కొనసాగుతుంది. వివిధ మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఈ శిబిరంలో పరీక్షించి, వారి అవసరాలకు అనుగుణంగా సహాయక పరికరాలను అందజేయనున్నారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, యూడీఐడీ కార్డు, రూ.60 వేలలోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 7న: ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, దుమ్ముగూడెం మండలాలకు చెందిన విద్యార్థులకు శిబిరం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 8న: గుండాల, జూలూరుపాడు, కొత్తగూడెం, కరకగూడెం, లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి, మణుగూరు, పాల్వంచ, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లందు, పినపాక మండలాలకు చెందిన విద్యార్థులకు శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అసెస్మెంట్, ఐడెంటిఫికేషన్ క్యాంప్‌ను దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# యూత్ డిక్లరేషన్ పేరుతో యువతకు పంగనామాలు.. హామీలన్నీ గాలికి

○ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? రెండేళ్లలో ఇచ్చింది 13 వేలే: ఉప్పల వెంకటరమణ

○గురుకులాలు, మెడికల్ కళాశాలలతో విద్యారంగాన్ని అభివృద్ధి చేసింది కేసీఆరే: మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా ఐదో రోజు శనివారం అశ్వారావుపేటలో బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత కదం తొక్కారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు విమర్శించారు.

**విద్యార్థులు, యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది: మెచ్చా**
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గురుకులాలను అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించామని తెలిపారు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి వైద్య విద్యను సామాన్యులకు చేరువ చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎన్నికల ముందు 'హైదరాబాద్ యూత్ డిక్లరేషన్' పేరుతో యువతకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను, విద్యార్థులను మోసం చేసిందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**నియామక పత్రాలు ఇస్తే కాంగ్రెస్ ఉద్యోగాలు ఇచ్చినట్టేనా: ఉప్పల**
బీఆర్ఎస్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే రెండేళ్లు గడిచినా కేవలం 13 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు.



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తయిన ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు అందజేసి, కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఉద్యోగాలు కల్పించినట్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. "నియామక పత్రాలు ఇస్తే కాంగ్రెస్ ఉద్యోగాలు ఇచ్చినట్టేనా?" అని ప్రశ్నించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. 20 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆ హామీలను పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నిరుద్యోగులకు స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతి నిర్మాణ శిల్పులు ఉపాధ్యాయులే!

# భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

### పునరంకిత భావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి)**
విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతో పాటు సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. జాతి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు మరింత పునరంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నపురెడ్డిపల్లి మండలంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో 21 మంది, మండల స్థాయిలో 9 మంది ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లక్ష్మీ రాజేశ్వరి, అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లకావత్ లక్ష్మీ, ఉపసర్పంచ్ మారగాని అశోక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వర్లు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**నూతనకల్ సెప్టెంబర్ 5(జనంసాక్షి)**
మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ మాధవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంతోమంది భావి భారత పౌరులను తయారు చేసే అవకాశం ఒక ఉపాధ్యాయునికి మాత్రమే సాధ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## "గణేష్ ఉత్సవాలపై పోలీసుల నిఘా..

# రౌడీషీటర్ల కదలికలపై కన్ను"

**●గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు**

**●రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ● పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందు గానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.విగ్రహాల ఊరేగింపులో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగలు, ఉత్సవాలు, ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి ఐక్యతకు కృషి చేయాలి

**◆ ఆర్యవైశ్య మిత్రులతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆత్మీయ సమావేశం**



**సూర్యాపేట (జనంసాక్షి):**
విజయవాడ నుండి హైదరాబాద్‌కు వెళుతూ మార్గ మధ్యలో మాజీ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ కలయికలో పరస్పర అభిప్రాయాలను పంచుకుంటూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి ఐక్యతకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త రాచర్ల కమలాకర్,సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య, శ్రీవాసవి సేవాసమితి సూర్యాపేట అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమా ప్రవీణ్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చల్లా లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.సూర్యాపేట ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని అన్నారు.ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక, సామాజిక సేవలలో ఎప్పుడు ముందుంటారని అన్నారు.ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా మొదట రోజు గణపతి పూజ,స్వస్తివాచకం, యాగశాల ప్రవేశం, దీక్షాధారణ, వాస్తు పూజలు రిత్వికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీనరసింహ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల గురునాథం,ఆలయ కమిటీ సభ్యులు మంచాల రంగయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు,నూనె యుగంధర్, గజ్జల రవీందర్, వీర్లపాటి వెంకటేశ్వర్లు, మంచాల అంబరీష తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి, ముత్యాలమ్మ జాతర

రికార్డుల్లో నమోదైంది. నైజాం నవాబుల కాలంలో పోంచర్ల కాస్త హుజూర్ నగర్ గా మార్పు చెందింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రం ఏర్పడినప్పుడు హుజూర్ అనే నవాబు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాటి నుండి హుజూర్ నగర్ గా పేరు నామకరణ జరిగింది.

**వైభవంగా మూడు రోజులపాటు జాతర**

ముత్యాలమ్మ జాతర నేటి నుండి (ఆదివారం) సోమవారం, బుధవారం పెద్ద ముత్యాలమ్మ , చిన్న ముత్యాలమ్మలతో పాటు కనకదుర్గమ్మ జాతరను కూడా నిర్వహించనున్నారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు, ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల మీద ప్రభల ప్రదర్శనతో ముత్యాలమ్మ తల్లులను,అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకోనున్నారు. ఆడపడుచులు తమ పుట్టింటికి వచ్చి అమ్మవార్లకు బోనం చెల్లిస్తారు. అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలు, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవార్లను, దేవతామూర్తులను కొలుస్తారు. పట్టణంలోని నలుమూలల నుండి రైతులు,వాణిజ్య వ్యాపార వర్గాలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల పై రంగురంగుల ప్రభలు కట్టి జాతరలో పాల్గొని దేవాలయాల చుట్టూ ప్రదర్శనలు చేపడతారు. సన్న చిన్న కారు రైతులు ఈ జాతర కు అధిక ప్రాధాన్యతనిస్తారు. సందర్భంగా ముత్యాలమ్మ తల్లుల పరిసర ప్రాంతాల్లో రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుగులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదట చల్లగూడు ఎత్తే కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.




**.మూడు రోజుల కార్యక్రమాలు ఇలా...**

ఈ నెల 6వ తేదీ ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లి,7వ తేదీ సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లి,10వ తేది గురువారం కనకదుర్గమ్మ జాతర అనంతరం ఒంగోలు జాతి గిత్తలతో రంగురంగుల ప్రభల ఊరేగింపు, పోటీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

**ఇదీ (పోంచర్ల) హుజూర్‌నగర్ చరిత్ర తెలుసుకుందాం**

ఆనాడు పోచమ్మ తల్లి విగ్రహాన్ని కొంతమంది (పోంచర్ల) గ్రామం మీదుగా ఎడ్లబండి పై తీసుకెళ్తుండగా బండి శిర విరిగిన అనంతరం ఆ వ్యక్తులు ఎండ్లబండిని సరిచేస్తుండగా తాను ఇక్కడే పోంచర్ల గ్రామంలోని కొలువు తీరుతానని భక్తుల కోరికలు తీరుస్తానని పోచమ్మ తల్లి పలికిందని... దీంతో భక్తులు ఆ విగ్రహాన్ని వదిలి వెళ్లి పోచమ్మ తల్లిగా, ముత్యాలమ్మ తల్లిగా కొలువు తీరానని గ్రామ పెద్దల కలలోకి రావడంతో పట్టణంలో ముత్యాలమ్మ గుడి నిర్మించినట్లు పెద్దలు చెబుతున్నారు. అప్పటినుండి ప్రతి ఏడాది శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి రైతులు ప్రభలతో ప్రదర్శన చేసి బోనాలు సమర్పించి మేకలు, గొర్రెలు,కోళ్లను బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. అంతకుముందే గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఉండగా ఆమెను మరొక చోట ప్రతిష్టించి ఆ దేవతను చిన్న ముత్యాలమ్మ తల్లిగా పోచమ్మను, పెద్ద ముత్యాలమ్మతల్లి గా నామకరణ చేస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చిన్న ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ తల్లి తో పాటు మద్ది రామమ్మ , అంకమ్మ దేవతలను నిర్మించగా పెద్ద ముత్యాలమ్మ దేవాలయ ఆవరణంలో పోచమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మ ఆలయాలు నిర్మించి పూజలు నిర్వహిస్తున్నారు. గుడి ఎదుట పోతురాజు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పోచమ్మ దేవాలయ నిర్మాణం అనంతరం కొంతమంది దొంగలు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి వజ్రవైఢూర్యాలను దొంగిలించుకుపోతుండగా దేవాలయానికి పక్కనే ఉన్న చెరువు కట్ట ఎక్కే సమయానికి దొంగలు రక్తం కక్కుకొని చనిపోయారని, దీంతో వారికి అక్కడ సమాధులు నిర్మించినట్టు పెద్దలు.తెలిపారు.

**మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు**

**హుజూర్ నగర్ సిఐ : గజ్జె చరమందరాజు**

జాతరకు వచ్చే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని సిఐ చరమంద రాజు సూచించారు. అమ్మాయిలను వేదించడం అసభ్యంగా ప్రవర్తించటం, అనుచిత చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, జాతర పేరుతో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ ప్రజలను, భక్తులను ఇబ్బందులు కలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చర్యలు తప్పవని, గంజాయి సేవించి ఇబ్బందులకు గురిచేసినా, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మున్సిపల్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు సిఐ తెలిపారు.

**భారీ పోలీస్ బందోబస్తు నడుమ జాతర ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ : కే నరసింహ**

ముత్యాలమ్మ జాతరకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ నేతృత్వంలో కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, హుజూర్ నగర్ సిఐ గజ్జె చరమందరాజు, పట్టణ ఎస్ఐ చలికంటి నరేష్ ల ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాటు చేపట్టనున్నారు.

# ఎండిన పంటలకు ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇవ్వాలి

### మర్రిగూడను కరువు మండలంగా ప్రకటించాలి

### పంట నష్టంపై తక్షణమే సమగ్ర సర్వే చేపట్టాలి

**మర్రిగూడ,సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**



వర్షాభావ పరిస్థితులతో ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మండలంలోని పలు ప్రాంతాల్లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే పరిశీలించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మర్రిగూడ మండలంలో పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20 వేల పరిహారం ప్రకటించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్న మర్రిగూడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు.రైతులు అప్పులు చేసి సాగు పెట్టుబడులు పెట్టారని, పంట చేతికి రాకపోతే వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని కోరారు. అవసరమైన ప్రాంతాల్లో సాగునీరు, తాగునీరు, పశువులకు మేత వంటి సౌకర్యాలు కల్పించాలని నగేష్ విజ్ఞప్తి చేశారు.

# మధ్యవర్తులను ఆశ్రయించవద్దు మున్సిపల్ సేవలన్ని ఆన్‌లైన్‌లోనే..

### మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):**



మున్సిపాలిటీ ద్వారా అందించే వివిధ సేవలు పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియలోనే, నిబంధనల ప్రకారం జరుగుతున్నందున ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి సూచించారు.భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ జారీ, ఇంటి నంబర్ల మంజూరు, జనన ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవలకు సంబంధించి నేరుగా మున్సిపల్ కార్యాలయ అధికారిక ప్రక్రియను మాత్రమే అనుసరించాలని కోరారు.మున్సిపాలిటీ నుంచి జారీ చేసే భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్, ఇంటి నంబర్లు, జనన మరణ సర్టిఫికెట్లు తదితర సేవలన్నీ నిర్దేశిత నియమ నిబంధనల మేరకు ఆన్‌లైన్ విధానంలోనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సేవల కోసం ఎవరైనా మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని అన్నారు.మున్సిపల్ సిబ్బంది ఎవరైనా సేవల కోసం డబ్బులు అడిగినా, ఇతర ఆర్థిక లావాదేవీలకు పాల్పడాలని కోరినా వెంటనే తన దృష్టికి తీసుకొని వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# నీటి సంరక్షణకు ఫారం పాండ్‌లు దోహదం

**వలిగొండ, సెప్టెంబర్ 5( జనంసాక్షి)**



మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామంలో ఫారం పాండ్ నిర్మాణ పనులను డీఆర్‌డీఓ టి. నాగిరెడ్డి పరిశీలించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనుల పురోగతిని, నాణ్యతను తనిఖీ చేశారు. ఫారం పాండ్‌లతో వర్షపు నీటిని నిల్వ చేసుకుని వ్యవసాయానికి, భూగర్భ జలాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలి పారు. కార్యక్రమంలో ఏపీవో పరశురాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు కదం తొక్కుదాం

నగదు రహిత వైద్యం సక్రమంగా అందేలా చూడాలని కోరారు. సీపీఎస్ రద్దుపై ఇతర రాష్ట్రాల తరహాలోనే నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. పోరాటాల నేపథ్యం ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల బాధలను అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, అనుమతుల పేరుతో అడ్డంకులు సృష్టించినా శాంతియుతంగా సీఎంను కలిసి తమ గోడు వెళ్లబోసుకుంటామని చెప్పారు.

**అభినందన సభో.. నిరసన సభో ప్రభుత్వమే తేల్చుకోవాలి: ఏలూరి**

జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఖమ్మం ఉద్యమాల గుమ్మం" అని కొనియాడారు. జేఏసీ ప్రతిపాదించిన 64 డిమాండ్లలో కొన్ని పరిష్కారమైనా, ప్రధానమైన సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకుని రెండు నెలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ ఉద్యోగులకు నగదు రూపంలో, ఇతరులకు జీపీఎఫ్‌లో జమ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.10 వేల కోట్ల బిల్లులను నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున విడుదల చేయాలన్నారు. "10న జరిగే భారీ బహిరంగ సభను అభినందన సభగా మార్చుకుంటారా? లేక నిరసన సభగా మారుస్తారా అన్నది ప్రభుత్వమే తేల్చుకోవాలి" అని స్పష్టం చేశారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, పాలనలో భాగస్వాములమేనని, ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరిస్తే 13 లక్షల మంది ప్రభుత్వం వెంటే ఉంటారని పేర్కొన్నారు. మంత్రులు, వారి కుటుంబాలపై సామాజిక మాధ్యమాల్లో చేసే అనుచిత విమర్శలను జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. అంతకుముందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు చావ రవి, కొంగర వెంకటేశ్వరరావు, కొనిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, తాళ్లూరి శ్రీకాంత్, కట్టా శేఖర్, విజయ్, ఎలమద్ది వెంకటేశ్వర్లు, హరికృష్ణ కోణార్, దుర్గాప్రసాద్, దుర్గాభవాని, ఎర్ర రమేశ్, కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### డి.ఎస్.పి మండల అధ్యక్షుడు బందెల అశోక్

### బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డి ఎస్ పి కమిటీ ల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**రామన్నపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**




తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బందెల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ డిఎస్పి కమిటీల ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారుగా 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉందని, ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలలో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొత్తంగా ఈ ప్రభావం ఒక కోటి కుటుంబాలపై పడిందని ఇంతటి దుర్భర పరిస్థితిని బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డిఎస్పి మండల ఉపాధ్యక్షులు మల్లేష్ , కార్యదర్శి స్వామి నరేందర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న యువకుడికి కేటీఆర్ భరోసా

### సంద్ర చొరవతో వీడియో కాల్‌లో పరామర్శ..

కేటీఆర్ మణికంఠతో వీడియో కాల్ లో మాట్లాడుతూ ఏమైంది తమ్మి.. తమ్ముడు ధైర్యంగా ఉండు.... ఎందుకలా ఉన్నావు... ఎక్కడ వైద్యం చేయించుకుంటున్నావు, డాక్టర్లు ఏమంటున్నారు. ఎంత ఖర్చవుతుంది, అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ్ముడు మణికంఠ నీకు ఎంత ఖర్చయినా పార్టీ నుంచి బరాయిస్తాం... ధైర్యంగా ఉండు... నీకు,నీ కుటుంబానికి అటు వీరన్న... ఇటు నేను అండగా ఉంటాం... ఏం కావాలో చెప్పు... భయపడకు... నువ్వు ధైర్యంగా ఉండాలి అంతే అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. నీకు ఏమైనా కావాలా... అని అడగ్గా సర్ నేను మిమ్మల్ని ఒక్కసారి చూడాలి...నేరుగా మీతో మాట్లాడాలి అన్న మాటకు తప్పకుండా తమ్మీ... త్వరలోనే మీ ఇంటికి వస్తాను... నీతో నేరుగా మాట్లాడతాను అప్పటివరకు ధైర్యంగా ఉండాలి అంటూ మణికంఠ కు భరోసా ఇచ్చారు. కన్నీటి పర్యంతమైన మణికంఠ సంతోషం వ్యక్తం చేశాడు.



# అర్వపల్లి కేజీబీవీ కళాశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 5 (జనం సాక్షి)

అర్వపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థినిలు వివిధ పాత్రలను పోషించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరాణి, ఉపాధ్యాయినిలు స్వప్న మేరీ, భవాని, విజయ, జ్యోతి, సరిత, శైలజ, ప్రతిమ, రాణి, విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బట్టలు ఆరవేస్తుండగా విద్యుత్ షాక్.. మహిళ మృతి

**మర్రిగూడ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మర్రిగూడ మండల కేంద్రంలో పగడాల చేనమ్మ (55) మృతి చెందింది. కొత్త బస్టాండ్ సమీపంలోని ఇంట్లో శనివారం మధ్యాహ్నం బట్టలు ఆరవేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైంది. ఆమెను కాపాడే ప్రయత్నంలో భర్తకు కూడా షాక్ తగిలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటున్న చేనమ్మ బోనాల పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# విద్యుత్ కార్మికుల సంక్షేమానికి(ఐఎన్‌టీయూసీ) 327 యూనియన్ కృషి

### 13 మంది కార్మికులు 327 యూనియన్‌లో చేరిక

**జనంసాక్షి, మిర్యాలగూడ:**



విద్యుత్ కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని యూనియన్ చీఫ్ అడ్వైజర్ జీ. ముత్తయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి పి. రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో టీఆర్‌వీకేఎస్ అనుబంధ 11042 సంఘానికి చెందిన 13 మంది సభ్యత్వానికి రాజీనామా చేసి 327 యూనియన్‌లో చేరారు.ఈ సందర్భంగా ముత్తయ్య, రాజేశ్వర్‌రావులు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఇతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి 327 యూనియన్ కృషి చేస్తోందన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో కార్మికుల ఐక్యతతో యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జె. అమర్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండీ నిరంజన్‌అలీ, రవి, శేఖర్, రమణరెడ్డి, యల్లయ్యచారి, కుమార్, ముత్తయ్య, శ్రీరాములు, గోపాల్‌రెడ్డి, బాలరాజు, వెంకటరత్నం, కొండలు, జలందర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు సైకిల్.. విద్యార్థుల కలలకు రెక్కలు!

**◆మఱ్రిగూడలో 230 మంది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**

**◆పూర్వ విద్యార్థి వెంకటేష్ చొరవతో రూ.18.32 లక్షల సీఎస్ఆర్ నిధులు**



**మఱ్రిగూడ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మఱ్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం ఆదర్శవంతమైన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థి వెంకటేష్ చొరవతో కెనరా రొబెకో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను గుర్తించిన వెంకటేష్ ప్రత్యేకంగా చేసిన అభ్యర్థన మేరకు ఫౌండేషన్ స్పందించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి రూ.18.32 లక్షలు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం 230 మంది విద్యార్థులకు గాను 229 సైకిళ్లను అందజేశారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలను, ఉపాధ్యాయులను మరువకుండా విద్యార్థుల కోసం పూర్వ విద్యార్థి వెంకటేష్ చేసిన కృషిని పలువురు అభినందించారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మఱ్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంఈఓ శారద, ఎస్సై రాంబాబు, మఱ్రిగూడ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్,కెనరా రొబెకో ఫౌండేషన్ ప్రతినిధులు మారం గోపాల్‌రెడ్డి, శశిధర్‌రాజు, మఱ్రిగూడ సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.



## బొల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలు



జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
జాజిరెడ్డిగూడెం మండలం లోని బొల్లంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంకిరెడ్డి వీరాంజనేయులు మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం వలన మంచి ఆరోగ్యాన్ని పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, ఉపసర్పంచ్ దానం పున్నయ్య, వార్డు సభ్యులు చవ్వ సురేష్, తీగల వాసవి, ఏఎన్ఎం పార్వతి, ఆశా కార్యకర్త శైలజ, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్త



**కనగల్లు, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
తరచు కుటుంబంలోచిన్న చిన్న గొడవలతో పంచాయతీ మొదలై చివరికి ప్రాణాలను తీసిన సంఘటనమండలంలోని శాబ్దుల్లాపురం గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సంఘటన గల వివరాలను పరిశీలించినట్లయితే కా రింగు లింగమ్మ (66) తన భర్త అయిన కారింగ్ లింగయ్య (77) తరచూ కుటుంబంలో ఏదో విషయంపై గొడవలు పడుతుండేవారు. ఇదే క్రమంలో శనివారం రాత్రి మాంసం కూర ఉండవని లింగమ్మతో తీవ్రంగా గొడవపడ్డాడు. నేను తెచ్చిన మాంసం వండలేదని మనసులో ఆమెపై కక్ష పెంచుకొని లింగమ్మ నిద్రిస్తున్నది గమనించి భర్త లింగయ్య పదునైన ఆయుధంతో తలపై, పొట్టపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలై నిద్రలోనే ప్రాణాలు విడిచింది. మృతురాలి కూతురు లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు లింగయ్య పై అనుమానంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలిపారు.

# బి ఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

కనగల్లు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివార నకిరేకల్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండల బిఆర్ఎస్ నాయకులను కనగల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీపీ కరీం పాషా మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్ బుడమర్లపల్లి సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్ మాజీ సర్పంచ్ బండమీది రాము పార్టీ నాయకులు మామిడాల శివకుమార్, బుర్రి ఆశీర్వాదం, ఏ టెల్లి శంకర్ థ్, బి భార్గవ్, పర్సనబోయిన రామకృష్ణ, కానుగు కృష్ణయ్య, అద్దంకి రవీందర్, బుర్రి శ్రీమన్ కుమార్ తదితరులు ఉన్నారు.




## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గిరి రామలింగం




**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాల సాంఘిక శాస్త్రం పిజిటి, కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, స్నేహశీలి, మృధుస్వభావి, సౌమ్యుడు, అందరివారు గిరి రామలింగం గత 24 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలకు గుర్తింపుగా భారతరత్న, మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్బంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కొడంగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గిరి రామలింగం సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు చేసిన నిరంతర కృషికి, అంకితభావానికి దక్కిన సరైన గుర్తింపు అని వారి విద్యా సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకమని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని గుమ్మడవల్లి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు బంధుమిత్రులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత గిరి రామలింగంకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయులతోనే సమాజంలో మార్పు సాధ్యం



**సూర్యాపేటను విద్యారంగంలో అగ్రభాగాన నిలపాలి**

**గురుపూజోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట (జనంసాక్షి):**
సమాజంలో బలమైన మార్పు తీసుకురావాలన్నా, ఒక ఉత్తమమైన రాష్ట్రాన్ని, దేశాన్ని నిర్మించాలన్నా అది కేవలం ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవిత ప్రయాణంలో గురువుల పాత్రను గుర్తుచేసుకుని ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.తన బాల్యం మరియు విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకుంటూ కలెక్టర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సివిల్ సర్వీసెస్‌లోకి వచ్చిన తర్వాత లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ లోని గురువులతో పాటు, తన మొదటి కలెక్టర్ సత్యనారాయణ, శరత్, వెంకట్రావు వంటి సీనియర్ అధికారుల వద్ద జూనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లు, వివిధ విభాగాల అధికారుల నుంచి కూడా ఎన్నో విషయాలు నేర్చుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నానని వినమ్రంగా చెప్పారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యారంగంలో నిరంతరం శ్రమిస్తున్న వారందరికీ ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ మేరకు డిఈఓ పరిధిలోని పాఠశాలలతో పాటు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, రెసిడెన్షియల్, వెల్ఫేర్ పాఠశాలల ఉపాధ్యాయులను కూడా ఈసారి అవార్డులకు ఎంపిక చేసి, కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసినట్లు వివరించారు.తరగతి గదుల్లో నిశ్శబ్దంగా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల మహోన్నత సేవలను వారి విద్యార్థుల ప్రగతి ద్వారానే గుర్తించగలమని కొనియాడారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలల్లోనూ విద్యాబోధన పద్ధతులు మారాలని పిలుపునిచ్చారు.ఎంత సాంకేతికత వచ్చినా, కృత్రిమ మేధ పెరిగినా విద్యార్థిని వ్యక్తిగతంగా సరైన మార్గంలో నడిపించే గురువు స్థానాన్ని ఏ యంత్రమూ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, ఇక్కడి విద్యా రంగం ప్రస్తుతం ఒక సరికొత్త టేకాఫ్ దశలో ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇక్కడి నుంచి జిల్లా విద్యాశాఖ పురోగతికి ఆకాశమే హద్దు కావాలన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు, విద్యా రంగాన్ని ముందుకు నడిపించేందుకు ఉపాధ్యాయులలో ఉన్న ఆ విప్లవాత్మకమైన స్ఫూర్తిని గౌరవించేందుకే ఈ వేదిక అని కొనియాడారు.ఈ సందర్భంగా భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, డిఐఈఓ సులోచన రాణి, ఆర్సిఓ లు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (05) జనంసాక్షి**
శనివారం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మండలం లో ని అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్ర??వలన చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు కృషి, పట్టుదల, అంకితభావం కలిగి ఉండాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 05 (జనంసాక్షి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరేడుచర్లలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మేడమ్ నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వెంకటరమణ, సైదులు, శ్రీనివాసులు లను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రిన్సిపాల్ నీరజ పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణతి, కె ఎల్. యన్ రావు, వెంకన్న, వనపర్తి శ్రీనివాసులు, సునీత, నరేందర్, ప్రసాద్, నరసింహచారి, గణేశ్, వీరు, వెన్నెల తదితర ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ సన్మానించడం జరిగింది. అలాగే నాన్-టీచింగ్ సిబ్బంది వెంకన్న, దుర్గయ్య, జాన్ ఆఫ్ ఖాన్, మహిముద బేగం, శ్రీను పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 05(జనంసాక్షి):**
మాజీ రాష్ట్రపతి "భారతరత్న"డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి"జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం"సందర్భంగా పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు , ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ జన్మకు సార్ధకత చేకూరే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు కేవలం బోధించడమే కాకుండా విద్యార్థులను ఆలోచింప చేస్తాడనీ, ప్రేరేపిస్తాడని,వారి జీవితానికి మార్గదర్శిగా నిలుస్తాడన్నారు తమకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను విద్యార్థులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి గురుదక్షిణ అంటూ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గురువులే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు

### ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్



**చిట్యాల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సౌమ్య విద్యామందిర్ పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ అన్నారు. చిన్నకాపర్తి గ్రామం లోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నైతికతను అలవర్చడంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గనిర్దేశం చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయవచ్చని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి, విద్యారంగానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, గండమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి, సురోజు హర్షిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర..!

### పి.ఏ.పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి



**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులని పి.ఏ.పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దన్నే రాజు తో పాటు పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెర్మటి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రభావం చూపించేది ఉపాధ్యాయులేనని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,సమాజం పట్ల బాధ్యత,మంచి చెడులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు తూటుపల్లి సత్తెమ్మ నాగేష్,మూనావత్ తండా సర్పంచ్ రఘు, పెదగుమ్మడం సర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్,ఉప సర్పంచ్ పిట్టల యాదగిరి, తూటుపల్లి సత్యనారాయణ,పిడిగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బత్తుల గణేష్

### - ఉత్తర్వులు జారీ చేసిన చైర్మన్ తోగరి కరుణాకర్



**రామన్నపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల గణేష్ నియామకమయ్యారు. జెఏసి చైర్మన్ తొగరి కరుణాకర్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన సంచలనం జాతీయ వార్త పత్రిక చీఫ్ ఎడిటర్ బత్తుల గణేష్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాపై విశ్వాసం ఉంచి, ఎంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్ లు, క్లబ్ లు, అసోసియేషన్ లు అన్ని వర్గాల జర్నలిస్ట్ మిత్రులను కలుపుకుని నిరంతరాయంగా కృషి చేస్తూ, జెఏసి ఆశయాలు నెరవేరే వరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీల బలోపేతానికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వడ్త్య రమేష్ నాయక్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక శోభ మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పట్టణ ప్రధాన వీధులలో ఊరేగింపు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ శ్రీకృష్ణుని దివ్య ఆశీస్సులతో పాడిపంటలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయిని ప్రభాకర్ రెడ్డి, యాదవ సంఘం యూత్ మండల అధ్యక్షుడు బోడ అశోక్ యాదవ్, బొడిగె సాంబశివుడు, జబ్బు వెంకటయ్య యాదవ్, బూడిద వెంకటయ్య యాదవ్, బూడిద మల్లేష్ యాదవ్, బోడ యాదగిరి, చెనగోని శివ గౌడ్, పెద్దిశెట్టి సత్యనారాయణ, బోడ కుమార్, దుర్గా ప్రసాద్, బోడ శ్రీను, పొగాకు మల్లికార్జున్, కృష్ణా, రవి, కొర్ర కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణుని బోధనలు మానవాళికి ఆదర్శం

**సూర్యాపేట (జనంసాక్షి):**
శ్రీకృష్ణుని బోధనలు నేటి మానవాళికి ఆదర్శనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. శ్రీకృష్ణుడు ఎల్లప్పుడూ ధర్మం వైపు నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రహీం,కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రుద్రంగి రవి,నాగేల్లి అరుణ్ కుమార్, రాచకొండ శ్రీనివాస్, చిలుముల సైదిరెడ్డి, జూలకంటి నాగరాజు, ఆర్యవైశ్య సంఘ నాయకులు తోట శ్యామ్, పట్టణ అధ్యక్షుడు బెలిదే శ్రీశైలం,గుడిపాటి కిరణ్, ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, మొరిశెట్టి లక్షాది, పట్టణ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఉపాధ్యాయులు గుండా రమేష్ , వల్లెంల శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు సంస్కారం నేర్పించి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. సమాజంలో గురువు యొక్క పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. తమకు విద్య నేర్పిన గురువును ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, చెంచల నిఖిల్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, శ్రీవాసవి సేవాసమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం,జూలకంటి నాగరాజు, నూనె యుగంధర్, సోమ ప్రవీణ్, గజ్జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.